## Dr Vijay Karan Reddy - Article

**Publication Name: Namaste Telangana**
**Date: 28-04-2021**
**Page: 12**

# అవగాహనతోనే క్యాన్సర్ దూరం

- అపోలో వైద్యులు, ఆంకాలజిస్ట్ డా॥ విజయ్ కరణ్ రెడ్డి

సిటీబ్యూరో, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): అవగాహనతోనే క్యాన్సర్‌ను జయించొచ్చని అపోలో క్యాన్సర్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.విజయ్ కరణ్ రెడ్డి అన్నారు. ఆస్పత్రిలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏదాదికి లక్షకు మించి క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని వివరించారు. సగటున ఏడాదికి 50 వేల మంది మరణిస్తున్నారని ఆయన తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను గుర్తించొచ్చని తెలిపారు.

**Publication Name: Manam**
**Date: 28-04-2021**
**Page: 05**

# హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ అవగాహన

## హెడ్/నెక్ క్యాన్సర్లను తక్కువ అంచనా వేసినప్పటికీ ప్రమాదకరమైనవే!



డాక్టర్ పి. విజయ్ కరణ్ రెడ్డి
కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** హెడ్ అండ్ నెక్ క్యాన్సర్లు భారతదేశంలో అత్యంత సాధారణంగా సంభవించే క్యాన్సర్లో రెండవ స్థానం ఆక్రమించాయి, ప్రతి సంవత్సరం 100,000 కంటే ఎక్కువగా కొత్త కేసులు నమోదు కావడం, 50,000 కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. ఈ వ్యాధిని ముందుగానే గుర్తించడానికి, సాధ్యమైన చోట నివారించడానికి ఈ వ్యాధి గురించి మరింత ఎక్కువ అవగాహన అవసరం. ఏప్రిల్ నెలను హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ అవగాహనకు అంకితం కావడం, ఖచ్చితంగా దానిపై అవగాహన కలిగించడానికి మనకు అవకాశాన్ని ఇస్తుంది. హెడ్ అండ్ నెక్ క్యాన్సర్లలో తప్పనిసరిగా నోటి కుహరం, ఒరోఫారింక్స్ (మృదువైన అంగిలి, నాలుక ఆధారం, టాన్సిల్స్), స్వరపేటిక (వాయిస్ బాక్స్), ఫారెంక్స్, నాసోఫారెంక్స్ (ముక్కు వెనుక ప్రాంతం) లేదా లాలాజల గ్రంథులు (అరుదుగా) నుండి ఏర్పడేటటువంటి క్యాన్సర్లు అయివుంటాయి. "మంచి ప్రారంభానికి ఉత్తమ మార్గం మాటు మానివేసి చేతతో ప్రారంభించడం!" ఈ రోజు నుండే పొగత్రాగడం మానివేయండి !!